

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని ముందస్తు చర్యలు చేపట్టేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పలుచోట్ల వర్షాలు పడుతున్న నేపథ్యంలో జిల్లాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షం రాకముందు, వచ్చిన తర్వాత చేపట్టాల్సిన చర్యలపై పూర్తిగా సన్నద్ధంగా ఉండాలన్నారు. ప్రధానంగా ఇరిగేషన్, పంచాయతీ, రెవెన్యూ, విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువుల స్థితిగతులను పరిశీలించి అవసరమైన చోట చెరువు కట్టల మరమ్మతులు చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్‌ఓ లవన్న, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, ఇరిగేషన్, విద్యుత్, సోమశిల ఎస్ఈలు కృష్ణమోహన్, విజయన్, వెంకట రమ ణారెడ్డి, జెడ్పి సిఇఒ కన్నమనాయుడు, ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఓఆనంద్

మేయర్ మెడకు 'ఫోర్జరీ' ఉచ్చు..!

- రాజధానిలో నేతల చుట్టూ స్రవంతి
- చెన్నైయ్‌లో జయవర్ధన్ అరెస్ట్‌కు యత్నం
- ఆరుగురి కోసం పోలీసులు గాలింపు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు కార్పొరేషన్‌లో ఫోర్జరీ వ్యవహారం మేయర్ స్రవంతికి ఇబ్బందులు తెచ్చిపెట్టేలా కనిపిస్తోంది. పదవిని అడ్డంపెట్టుకొని ఆమె భర్త జయవర్ధన్ ఈ వ్యవహారాన్ని నడిపారని తెలుస్తోంది. ఇందుకు పరోక్షంగా ఆమె బాధ్యత వహించాల్సి వస్తుందని చెబుతున్నారు. గతంలో ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తో ఉండి, ఆయన సహకారంతో మేయర్‌గా బాధ్యతలు తీసుకున్న ఆమె అటు తర్వాత ఆదాల ప్రభాకర్‌రెడ్డి వద్దకు వెళ్లిన విషయం తెలిసిందే. వైసిపి ఓడిపోవడంతో ఆపార్టీకి రాజీనామా చేశారు. టిడిపిలో చేరేందుకు ప్రయత్నం చేయగా శ్రీధర్‌రెడ్డి ససేమిరా అనడంతో ఇప్పుడు ఏ ఒక్కరి సహకారం వారికి లేదు. ఇంతలో ఫోర్జరీ వ్యవహారం రావడంతో మేయర్ పదవికే గండం వచ్చిపడింది. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ వ్యవహారం నడిచిందా అంటే కనిపించడం లేదు. అప్పట్లో ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి పర్యవేక్షణ ఉండంతో కార్పొరేటర్లు కొంత ఆచిచూసి వ్యవహరించారని చెబుతున్నారు. శ్రీధర్‌రెడ్డి టిడిపిలో చేరిన తర్వాత జయవర్ధన్, కొందరు కార్పొరేటర్లు ఈ వ్యవహారంలో నేరుగా జోక్యం చేసుకొని చేశారని ఆరోపణలున్నాయి. మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ఏమీ కాదంటూ కార్పొరేషన్ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి మార్టిగేజ్‌లో ఫైల్స్ క్లియర్ చేశారని సమాచారం. ప్రభుత్వం నుంచి పెద్దగా నిధులు రాకపోవడం, నగర పరిధిలో అభివృద్ధి పనులు జరగక పోవడంతో, కార్పొరేటర్లకు ఆదాయం లేదని, అందుకే ఎన్నికల్లో భారీగా ఖర్చుపెట్టుకున్నామని, కొంతైనా అప్పులు తీరాలంటూ ఈ వ్యవహారం నడిపినట్లు చెబుతున్నారు. మధ్యతరగతి భవన యజమానులను బురిడి కొట్టించి భారీ స్థాయిలో అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండగా, నగర నియోజకవర్గంలోనూ కొందరు కార్పొరేటర్లు పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం టిడిపిలో ఉన్న కొందరు కార్పొరేటర్ల పాత్ర ఉందని ప్రచారం సాగుతోంది. కొందరు వైసిపి నేతలు దగ్గరుండి ఈ పనిచేయించారనే రికార్డులు చెబుతున్నాయి. నలుగురు ఉద్యోగులు, మేయర్ భర్త జయవర్ధన్, ప్రయివేటు ఇంజనీర్ దిలీప్‌కుమార్, శివకృష్ణను అదుపులోకి తీసుకోని విచారిస్తే, అప్పుడే వచ్చే పేర్లు ఆధారంగా కేసులు, అరెస్ట్‌లు ఉంటాయని చెబుతున్నారు. ప్రస్తుతం అందరూ పరారీలో ఉన్నారు. పోలీస్ ప్రత్యేక టీమ్‌లు ఇందు కోసం గాలిస్తున్నట్లు సమాచారం. ఒకటి, రెండు రోజుల్లో అందరిని అరెస్ట్ చేస్తారని తెలుస్తోంది.

నెల్లూరు కార్పొరేషన్‌లో కమిషనర్ సంతకం ఫోర్జరీ కేసు మేయర్ స్రవంతి మెడకు చుట్టుకునేలా కనిపిస్తోంది. 2022 అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు సుమారు మార్టిగేజ్ ఫైల్స్ 300 నడిచినట్లు తెలుస్తోంది. మేయర్ కేవలం కుర్చీకే పరిమితం కాగా, ఆమె భర్త జయవర్ధన్, వైసిపి కార్పొరేటర్ల ఒత్తిడి కారణంగానే ఇదంతా జరిగిందనే ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిని అదుపులోకి తీసుకోవడానికి పోలీసులు గాలింపు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అందరూ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారీలో ఉన్నారు. ఈ విషయం జరిగిన తర్వాత మేయర్ పరిస్థితి దయనీయంగా మారింది. కార్పొరేషన్‌లో అమె మాట చెల్లడం లేదు. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ పరిణామాలతో ఆమె రాజీనా మా చేస్తారా ? సెలవు పెట్టి వెళ్తారా ? అనే చర్చసాగుతోంది. చట్టపరమైన చర్యలు లేక పోయినా పరి పాల నలో ఇబ్బం దులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పి స్రవంతి, మేయర్ - నెల్లూరు కార్పొరేషన్

మేయర్ 'స్రవంతి' పరిస్థితి ఏమిటి...?

నెల్లూరు నగర కార్పొరేషన్ మేయర్‌గా తొలిసారి గిరిజన మహిళకు అవకాశం వచ్చింది. అంతా సజావుగా సాగుతున్న సమయంలో రాజకీయ నిర్ణయాలతో ఒక్కసారిగా మేయర్ పరిస్థితి గందరగోళంగా మారింది. మేయర్ పదవిని అడ్డుపెట్టుకొని ఆమె భర్త జయవర్ధన్ దగ్గరుండి ఈ వ్యవహారం నడిపించారు. కార్పొరేషన్‌లో ఒక్క కార్పొరేటర్ ఆమెతో లేరు. వైసిపికి ఆమె దూరమైయ్యారు. ఇప్పుడు ఆమె కొనసాగుతుందా ? భవిష్యత్తుపై అనేక అనుమానాలు వస్తున్నాయి. ఆమె రాజీనామా చేసి వెళ్లిపోతుందని ప్రచారం సాగుతోంది. ఇదే జరిగితే మరో మహిళ ఎస్‌టి కార్పొరేటర్‌కు మేయర్ అవకాశం దక్కుతుంది. ఇలా కాకుండా ఆమె వ్యక్తిగత కారణాలతో సెలవు పెట్టి వెళ్తే డిప్యూటీ మేయర్ ఆ పదవిలో కొనసాగే అవకాశముంది. ప్రస్తుతం ఇద్దరు డిప్యూటీ మేయర్లు రూప్‌కుమార్‌యాదవ్, ఖలీల్ అహ్మద్ ఉన్నారు. టిడిపి నుండి రూప్‌కుమార్‌యాదవ్ మేయర్ స్థానంలో కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒక వేళ స్రవంతి పదవి వదలక పోయినా ఆమెకు ఆఫీసు ఉద్యోగులు, సిబ్బంది, ఆఫీస్ బాయ్ సైతం గౌరవించే పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం ఏ ఒక్కరు ఆమె మాటలకు విలువ ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఫోర్జరీ కేసు ప్రస్తుతం మేయర్‌కు చుట్టుకున్నట్లు తెలుస్తోంది. తమను ఈ ప్రమాదం నుంచి ఎలాగైనా బయటపడేయాలని మేయర్ స్రవంతి రాజధానిలో పలువురు మంత్రులను కలవడానికి వెళ్లినట్లు తెలిసింది. జిల్లాకు చెందిన ఒక్క మంత్రిని కలిసే అవకాశమే దక్కినట్లు తెలుస్తోంది. ఏం జరుగుతుందో చూడాలి..

రెవెన్యూ సమస్యలకు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరం నుంచి జిల్లాలోని ఎంపిడిఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించి పురోగతి చూపించాలన్నారు. ప్రధానంగా కుల ధ్రువీకరణ పత్రాలను క్షేత్రస్థాయిలో విచారించి త్వరగా మంజూరు చేయాలన్నారు. ఏ కారణం లేకుండా సర్టిఫికెట్లను తిరస్కరిం చవద్దన్నారు. రాపూరు, బోగోలు మండలాల్లో ఎక్కువగా రెవెన్యూ సర్టిఫికెట్లు పెండింగ్లో వున్నాయని చెప్పారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

ఆధార్ కార్డు లేని ఎస్‌టిలకు ఆధార్

జిల్లాలో ఎలాంటి ఆధారాలు లేకుండా ఆధార్ కార్డులకు నోచుకొని 10వేల మంది ఎస్‌టిలకు ఆధార్‌కార్డులు ఇవ్వడానికి ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు.

నేటి నుంచి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

ఈనెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జిల్లాలో ఆధార్ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ చెప్పారు. ఆధార్ క్యాంపులను క్షేత్రస్థాయిలో బాగా ప్రచారం చేయాలని ఎంపిడిఓ సూచించారు. జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్‌ఓ లవన్న, జడ్పీ సీఈఓ కన్నమ నాయుడు, డి ఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, డి ఆర్ డి ఏ పి డి సాంబశివారెడ్డి, ఐ సి డి ఎస్ పిడి హేనా సుజన్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమళ, అడిషనల్ కమిషనర్ నర్సిహ్మ, డిఇఒ రామారావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య ఉన్నారు.

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు

నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్‌ఓ లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డి.ఆర్. డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్ఈ కష్ణమోహన్, డిటిసి చందర్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య ఉన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాధితుల నుంచి 63 ఫిర్యాదులను స్వీకరిం చామని, తాము స్వీకరించిన ఫిర్యాద లన్నింటిపై విచారణ నిర్వహించి బాధితులకు చట్టపర మైన న్యాయం చేస్తామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి

సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలి

కలెక్టర్‌కు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ వినతి

ప్రజాశక్తి-నెల్లూరు

టిడిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంఘాలకు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమబోర్డు పథకాలను పునరుద్ధరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమ వారం ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులు ఈ మేరకు కలెక్టరు ఆనంద్‌ను కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ ప్రవేశపెట్టి భవన నిర్మాణ కార్మికుల జీవితాలను చిన్నాభిన్నం చేసిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ భోర్డుకు సంబంధించిన రూ.2 వేల కోట్లు నగదును దారి మళ్లించి సొంత లాభం కోసం ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. కరోనా సమయంలో భవన నిర్మాణ కార్మికులు పనులు లేక కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో వారికి సంక్షేమ నిధిలోని నగదును అందజేసి ఆదుకోకుండా తన స్వలాభం కోసం, సొంత పథకాలు అమలు చేసేందుకు వినియోగిం చుకోవడం దారుణమన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె చాన్‌బాషా మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు ప్రమాదాల భారిన పడిన సమయంలో కనీసం నష్టపరిహారం సైతం అందజేయకుండా వేదింపులకు గురిచేసిం దన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం తక్షణమే కార్మికుల సంక్షేమ బోర్డు తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను వెంటనే పరిష్కరించాలని, జిఓ నెంబరు 1214 రద్దు చేయాలని, ఇసుక క్వారీలు , రీచ్‌లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీస్ బ్యారర్ పెట్ల సూర్యనారాయణ, నాయకులు ఎస్‌కె షమిముల్లా, కె.సంపూర్ణమ్మ, కె.కార్తిక్, కోనయ్య, పిండి కొట్టు శీనయ్య, కె.మల్లికార్జున ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న భ.ని.కా నేతలు

పొగాకు రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ,హెడ్ డాక్టర్ జి. ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో పొగాకు రైతులకు శాస్త్రీయ పరంగా నాణ్యమైన పొగాకు నారు పెంపకం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రసాద్ బాబు మాట్లా డారు. నారుమడి కట్టే స్థలం, ప్రతి ఏడాది మార్చడం వల్ల వివిధ రకాల వ్యాధులు, క్రిములు, కలుపు మొక్కలు, వంగడాల కల్తీని చాలా వరకు నివారిం చవచ్చునని తెలిపారు. ఇంకా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ శ్రీరంగ, మాయాంక్, వివేక్, డాక్టర్ నీహారిక పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్‌బాబు

అన్నదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు : కలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సోమవారం కందుకూరుకు చెందిన కీ.శే.కాళిదాసు రామచంద్ర ప్రసాద్ (విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు) జయంతి సందర్భంగా వారి కుమార్తెలు సురేఖ, గీతా కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఏర్పేడు పాపానా యుడుపేట లోని లక్ష్మీ నరసింహా అనాధ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్న వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. సొసైటీ కందుకూరు అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.

శాంతిభద్రతలపై జగన్ మాట్లాడటం హాస్యాస్పదం

ప్రజాశక్తి-కందుకూరు : ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు లేవని పులివెందుల ఎంఎల్ఎ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే విమర్శించారు. 2019 నుంచి 2024 జూన్ వరకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన దాడులు , దౌర్జన్యాలు , హత్యలు , మహిళలపై అత్యాచారాలు , వీటన్నిటికీ మించి వైసిపి రౌడీమూకలు చేసిన అరాచకాలు గురించి మాట్లాడితే ప్రజలు నమ్ముతారేమో గానీ చంద్రబాబు ప్రభుత్వంలో శాంతిభద్రతలు లేవని మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు.

ఐదు అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధులు, డయల్ యువర్ కమిషనరు కార్యక్రమం ద్వారా ఐదు అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కె.వి కష్ణారెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం కందు కూరు పురపాలక సంఘ కార్యాలయము కమిషనర్ వారి ఛాంబర్‌లో జరిగే ప్రజా పిర్యాదుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కె.వి కష్ణారెడ్డి పట్టణ ప్రజలకు తెలిపారు. 9177700267 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని బొంతవారిపాలెం గ్రామం వద్ద 167 బి జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొ న్నాయి. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాల య్యాయి. బంగారక్కపాలెం గ్రామస్తుడు కందుకూరులో పని ముగించుకొని స్వగ్రామానికి వెళు న్నాడు. ఇదే క్రమంలో బొంతవారిపాలెం గ్రామంలో బేల్దారి పనులు ముగించుకొని కందుకూరు వైపు వస్తున్న చెర్లోపాలెం గ్రామస్తుడు ఒకసారిగా హైవే మీదకు రావడంతో ఎదురుగా వచ్చిన బైక్‌లు ఢీకొన్నాయి. తీవ్ర గాయాలైన వారిని 108 వాహనంలో కందుకూరి ఏరియా వైద్యశాలకు తరలించారు

మహిళల రక్షణకు చర్యలు

నెల్లూరు : పని ప్రదేశాల్లో మహిళలకరక్షణ కల్పిస్తూ వారి గౌరవాన్ని కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగించేందుకు తయారు చేసిన పోస్టర్‌ను కలెక్టర్ ఓ ఆనంద్ సోమవారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. జెసి సేతు మాధవన్ , డి ఆర్ ఓ లవన్న , ఐ సి డి యస్ పిడి హేనసుజన్ , డిఎంహెచ్ ఓ పెంచలయ్య తదితరులు ఉన్నారు. జిల్లా స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.



విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి చర్యలు

సబ్ కలెక్టర్ విద్యా ధరి

ప్రజాశక్తి-కందుకూరు : విద్యార్థుల నైపుణ్యా భివృద్ధికి శిక్ష సప్తహ కార్యక్రమం దోహదపడుతుందని సబ్ కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా ఈనెల 22 నుంచి 28 వరకు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో శిక్ష సప్తహ కార్యక్రమాలు జరగనున్నాయి. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కందుకూరు సబ్ కలెక్టర్ జి విద్యాధరి ప్రారం భోత్సవం చేశారు. విద్యార్థులు తయారుచేసిన టిఎల్‌ఎం ను సబ్జెక్టుల వారీగా పరిశీలించారు. విద్యార్థులను ఉపాధ్యా యులను అభినందించారు. ప్రతిరోజు రోజు ఒక కార్యక్రమం అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తామని ఉప విద్యాశాఖ అధికారి ప్రసాదరావు అన్నారు. విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీయటానికి ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి తెలిపారు. బాలురు పాఠశాల కేజీబీవీ మోడల్ స్కూల్ విద్యార్థులు వారి యొక్క టి యల్ యం ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ద్వారక రాణి. ఇన్‌ఛార్జి ప్రధానోపా ధ్యాయిని పార్వతి ఇతర ఉపాధ్యా యులు ఈ శిక్షణను నిర్వహించాచరు. సిసి. రవితేజ, ప్రతిభ ,రమణారెడ్డి అమూల్య, రవికుమార్ పాల్గొన్నారు.

లింగసముద్రంలో..



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ విద్యాధరి

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని మాలకొండరాయునిపాలెం ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమం జరిగింది. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులతో భోధన అభ్యసన సామగ్రిని తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల నైపుణ్యాలను అభివద్ధి పరచుటకు, విద్యార్థుల విద్యాభివద్ధికి తోడ్పడుతుందని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కెవి.కష్ణారెడ్డి తెలిపారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు నైపుణ్య కార్యక్రమాలు చేపట్టడం వల్ల వారి ప్రతిభను వెలికితీ యవచ్చన్నారు. ఉపాధ్యాయులు తిరుమల ,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

విజయపథంలో 'ప్రకాశం' కళాశాల

నూతన బ్యాచ్ ఓరియేంటేషన్ కార్యక్రమంలో కంచర్ల రామయ్య

ప్రజాశక్తి-కందుకూరు : కోటి విద్యలు కూటి కోసమే సామెతను తిరగరాసి "కోటి విద్యలు కార్పొరేట్ జాబ్‌కే అన్న నినాదంతో విజయపథంలో కళాశాలను నడుపుతున్నామని ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. సోమవారం రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో జరిగిన నూతన బ్యాచ్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రుల నుద్దేశించి మాట్లాడారు. మారుమూల ప్రాం తమైనా తమ కాలేజీని ఎంచుకున్న వారందరికీ హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. మెకానికల్, సివిల్ బ్రాంచి విద్యార్థులకు ఉపాధికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నా మన్నారు. క్రమశిక్షణ, ఆటలు- పాటలు, చదువు, ఉపాధి అన్నిటా ప్రకాశాన్ని అగ్ర భాగాన నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు. "ప్రకాశం"విద్యార్థులు రైఫిల్ షూటింగ్, ట్రెక్కింగ్ లో అగ్ర భాగాన నిలిచి తమ కాలేజీ సత్తాను చూపారని విజేతలను ఆయన ప్రశంసించారు.



మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

సివిల్, మెకానికల్ విద్యార్థులకు అవకాశాలు

కాలేజీ టెక్నికల్ డైరెక్టరు కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లేస్ మెంట్స్ సాధన తో పాటు అత్యధిక ప్యాకేజీకి ఎంపికయ్యే ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఫైనల్ ఇయర్ విద్యార్థులలో కనీసం రెండంకెల మందికి 10-12 లక్షల ప్యాకేజీ తో ఎంపికయ్యేలా శిక్షణకు సిద్ధం చేశామని తెలిపారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగ నియామకాల సంక్షోభాన్ని అధిగమించి ఈ ఏడాది 85-90 శాతం విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయించా మన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్ సివిల్ విద్యార్థులను హుండాయ్, టీ.వీ.ఎస్ కంపెనీలలో 40 మందికి ఉద్యోగా వకాశాలు కల్పించడం విశేషమన్నారు. ఫస్టియర్ హెచ్‌ఒడి సురియా మాట్లాడుతూ విద్యార్థులకు 24 గంటలు అధ్యాపకులు అందుబాటులో ఉండడం విశేషమన్నారు. యస్‌యన్ మీరావలి, జి. ప్రసాదు శైలేష్, హిమబిందు, సులోచన ఉన్నారు.

న్యూరో కేర్ యాప్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : తొలనొప్పితో బాధపడే రోగులకు న్యూరో కేర్ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ బింధు మీనన్ వెల్లడించారు. సోమవారం ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా అపోలో హాస్పిటల్ లో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యతో కలిసి న్యూరో కేర్ యాప్‌ను ప్రారంభించారు. డాక్టర్ బింధు మీనన్ మాట్లాడుతూ ప్రపంచ మెదడు దినోత్సవంలో భాగంగా ఈ ఏడాది మెదడు ఆరోగ్యం, నరాల సంబంధిత రుగ్మతల నివారణ అనే థీమ్ తో వివిధ కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ న్యూరాలజీతో కలిసి మెదడు, నరాల రుగ్మతల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. ఇందులో భాగంగా వివేకానంద ఎడ్యుకేషన్ సొసైటీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విఈఎస్ఐటి) పరిశోధన బందంతో కలిసి న్యూరోకేర్ యాప్ ను రూపొం దించామన్నారు. న్యూరో ఫిజీషియన్లు డాక్టర్ రశ్మి, డాక్టర్ శివ ఉన్నారు.

వైద్యసేవలు భేష్..

నెల్లూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో ప్రాథమిక వైద్యసేవలందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రొట్టెల పండగలో సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు యాత్రికులకు వైద్యసేవలందించడం అభినందనీయమన్నారు. పిహెచ్‌పి అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, ఆర్.ఎం.పి అధ్యక్ష, కార్యదర్శులు కోలా రవీంద్రబాబు, ఎం. రోజారాణి సభ్యులకు, శ్రీకష్ణ చైతన్య, డీకేడబ్ల్యూ కళాశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. స్పాస్టిక్ సెంటర్ కన్వీనర్ నల్లబోలు బలరామయ్య నాయుడు, ఏవో చంద్రశేఖర రావు, రెడ్ క్రాస్ కన్వీనర్ రవికుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నైపుణ్యాలను పెంచుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంపొందించుకుంటూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి జి. సుధీర్ బాబు తెలిపారు. పట్టణంలోని కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తొమ్మిది రోజుల టీచ్ టూల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించా లన్న లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ ' టీచ్ టూల్ ' శిక్షణా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిష్ణాతులైన హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సిఆర్‌ఎంటీలను 554 మందిని ఎంపిక చేసి వారికి శిక్షణ అందిస్తున్నామన్నారు. 9 రోజుల పాటు శిక్షణ పొందిన వీరంతా వారి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో వారానికి రెండు రోజుల పాటు ఆయా పాఠశాలలను పరిశీలిస్తారన్నారు. ఈనెల 18 నుంచి 27వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ శిక్షణలో సభ్యులంతా నిబద్ధతో పాల్గొని శిక్షణను విజయవంతం చేయాలని కోరారు. ఎంఈఓ కె సుబ్బారెడ్డి, ఎంటీలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్‌ఎంటీ లు ఉన్నారు.



మాట్లాడుతున్న మానిటరింగ్ అధికారి సుధీర్ బాబు

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం..

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు భరోసా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శ్రీ వాసవి గ్రంథాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కు అభినందన సభ నిర్వహించారు. జీడిపప్పు గజమాలతో ఘనంగా సన్మానించారు. నిలువెత్తు చిత్రపటాన్ని అందజేశారు. తొలుత పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు ఎంఎల్ఎ నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి కాకుమాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటూరి నాగేశ్వరరావు రథం ఎక్కారు తరగతి గది మిత్రులందరూ కలసి ప్రత్యేకంగా అలంకరించిన ఆ రథాన్ని గాంధీ విగ్రహం వరకు తాళ్లతోటి లాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో, చిన్నారుల కోలాట నత్యాలతో ర్యాలీగా గ్రంథాలయం వద్దకు చేరుకున్నారు. వినాయకుని గుడిలో ఎంఎల్ఎ నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకుమాని ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని తెలిపారు. పట్టణంలో శాంతి భద్రతలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సహించబోనని హెచ్చరించారు. కందుకూరు మున్సిపాలిటీని మంత్రి నారాయణ సహాయ సహకారంతో మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా నన్నారు. త్వరలో కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు కందుకూరు అర్యవైశ్య సంఘం నాయకులు మురారిశెట్టి సుదీర్, కొత్తూరు సుధాకర్, కంకణాల వెంకటేశ్వర్లు,పబ్బిశెట్టి వరదరాజ ,డాక్టర్ తన్నీరు మల్లికార్జున,తాత లక్ష్మీనారాయణ, చక్కా వెంకట కేశవరావు,కోట వెంకట నరసింహం,మురారిశెట్టి వెంకట సుబ్బారావు, బొగ్గవరపు నరసింహం,చీదేళ్ళ పిచ్చయ్య, కోట కిషోర్, బి సత్యం, రవ్వా శ్రీనివాసులు,బీసా వాణి పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుని సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి -వెంకటాచలం : వెంకటాచలంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్; జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే.వాణి ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జ్ కె వాణి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రిన్సిపల్ వరప్రసాద్ ఐఏఎస్ శ్రీధర్,లాయర్ శివప్రసాద్ గారు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కావలి

విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సులో చేరిన వారికి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించిన విట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషయ్య, అడ్మిషన్ ఇన్‌చార్జ్ డాక్టర్ సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి గానూ తమ కళాశాలను ఎంచుకోవడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు. కళాశాల పరిపాలన అధికారి రామకృష్ణ తమ కళాశాలలో ఉన్నత విద్యాప్రమాణ సరైన వాతావరణం కలదని వ్యక్తం చేశారు. ఐ.క్యు.ఎ.సి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో కళాశాల ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ వంశీ మోహన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ కళాశాలలో చేరి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకోవాలని, అందుకు విద్య ఒక్కటే సరైన మార్గమని అందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడానికి తాము ముందుంటామని తెలిపారు. కళాశాల విభాగాధిపతులు డాక్టర్ ప్రవంత్, డాక్టర్ కొండారెడ్డి, డాక్టర్ మహేశ్వర రావు, డాక్టర్ సుజన్ చంద్ర రెడ్డి, డాక్టర్ వెంకయ్య, డాక్టర్ ప్రవీణ్ కుమార్, భక్తవత్సల, అశోక్ మాట్లాడుతూ తమ కళాశాల పూర్వ విద్యార్థులు కళాశాలలోని వసతులను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొంది తమ తమ స్థానాల్లో బాగా రాణించి ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడ్డారని తెలిపారు. విట్స్ కళాశాల చైర్మన్ డాక్టర్ దొడ్ల విద్యాధరకుమార్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అకడమిక్ ఇన్‌చార్జి లిఖిత్ రెడ్డి, అధ్యాపకులు నూతన విద్యార్థిని, విద్యార్థులను ఆశీర్వదించి, హాజరైన తల్లిదండ్రులకు తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

"మీ కోసం" స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్‌కుమార్ దాయాపాటి ఆధ్వర్యంలో ఒంగోలు శశికళ వెంకటేశ్వర్లు సహకారంతో శశికళ జస్వంత్ తృతీయ వర్ధంతి సందర్భంగా సోమవారం కావలి కస్తూరిబాయిలోని బ్లెస్డ్ హోమ్‌లోని పిల్లలకు చికెన్ బిర్యానీ, దుప్పట్లు, విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కండే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ కోసం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న బ్లెస్డ్ హోమ్‌కి రావడం ఇక్కడ పేదపిల్లలకు విద్యాసామగ్రిని భోజన సదుపాయాన్ని కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ నరేష్ మాట్లాడుతూ పేదలపై అంకిత భావంతో పనిచేసే దిలీప్ కుమార్ మరో ముందడుగు వేసి పేద పిల్లలను చదివించేందుకు కృషి చేస్తూ వారికి బంగారు భవిష్యత్తును కల్పిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. దిలీప్ కుమార్ దాయాపాటి మాట్లాడుతూ ఒంగోలు నివాసి అయినా శశికళ వెంకటేశ్వర్లు సహకారంతో వారి కుమారుడైన శశికళ జస్వంత్ తృతీయ వర్ధంతి సందర్భంగా ఈ పేద పిల్లల చదువుకు అవసరమైన విద్యాసామగ్రిని, భోజనాన్ని, బెడ్‌షీట్స్, చాపలు పంపిణీ చేసిన దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కండే లావణ్య, వేగురి దాసు, ఎం.ఎ.రవికుమార్, శ్రీదేవి, డేనియల్ బాల్లి, షరీఫ్, సురేష్, రావినూతల చిన్న, కృష్ణ, పల్లవి, దాస్ మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ జవహర్ భారతి ఆధ్వర్యంలో సోమవారం కావలి పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు, పుస్తకాలు,పెన్సిళ్ళు, గర్భిణులకు ఐరన్ సిరప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండా రెడ్డి మాట్లాడారు. గిరిజన కాలనీలోని బాలలందరు బడిలో ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని, చిన్నారులకు విద్యయే ఉజ్వల భవిష్యత్తు అని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శారద, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రత్యేక గ్రామసభ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని ఆమనిసిరివెళ్ల, వెంగంపల్లి, ఇనగలూరు, పాతదేవరాయ పల్లి, లింగంగుంట గ్రామాల్లో ఎంపిడిఒ తాజ్ మస్రూర్ ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని రోడ్లపై చెత్తాచెదారం వేయకుండా ప్రభుత్వం అందజేసిన ప్లాస్టిక్ డబ్బాలలో వేయాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుని దోమలు చేరకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రజలు మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతిరోజు వాడే ప్లాస్టిక్ సంచులు, బాటిళ్లు, కొబ్బరి చిప్పలు ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. పంచాయతీలు శుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. గ్రామాలలో రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆహారం తీసుకునే ముందు రెండు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బిట్రగుంటలో గ్రామసింహాల బెడద

ప్రజాశక్తి-బిట్రగుంట :

మండలంలోని పంచాయతీల్లో గ్రామ సింహాల బెడద ఎక్కువగా ఉందని, వాటి నుండి ఆయా గ్రామల ప్రజలను కాపాడాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జాయింట్ సెక్రెటరీ బత్తుల రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ బోగోలు, విశ్వనాథరావుపేట పంచాయతీలలో వీధి కుక్కలు, కోతులు, పందులు ఎక్కువగా తిరుగుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. కుక్కల బెడదతో స్కూల్‌కు వెళ్లాలంటే పిల్లలు భయపడుతున్నారన్నారు. గ్రామాల్లో కోతులు బేడలతో చెట్లు వేసుకోవాలన్నా కూడా ప్రజలు ఆలోచించే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. విశ్వనాథరావుపేట పంచాయతీ హెూరేబు ప్రార్థన మందిరం పక్కన ఇటీవల రోడ్డుపై వస్తున్న ఒక వృద్ధురాలిపై పందులు దాడి గాయపరిచాయన్నారు. కోతుల బెడదతో గ్రామస్తులు పిల్లలు వీధుల్లో తిరగాలన్నా భయపడుతున్నారని, దానిపై ఉన్న అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కంపచెట్లను తొలగిస్తున్న టిడిపి నాయకులు

కంపచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని తిక్కవరం గ్రామానికి వెళ్లే రోడ్డు మలుపు ప్రమాదకరంగా ఉండే కంపచెట్లను సోమవారం టిడిపి నాయకులు గంగినేని తిరుపతినాయుడు తన సొంత నిధులు వెచ్చించి తొలగించారు. గతంలో వ్యవసాయ పనులకు కూలీలను తీసుకెళ్తున్న ఆటో మలుపు ఉందని తెలియక వేగంగా రావడంతో ఆటో బోల్తా పడి చాలామంది కూలీలు గాయపడ్డ సంఘటనలూ ఉన్నాయి. మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా గుబురుగా పెరిగిన చెట్ల కొమ్మలు, కంపచెట్లతో ప్రమాదాలు జరగకుండా నిరోధించేందుకు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గంగినేని తిరుపతి నాయుడు తమ సొంత నిధులు వెచ్చించి జెసిబి సహాయంతో రోడ్డుకు అడ్డుగా ఉన్న ముళ్ల పొదలను తొలగించారు. అలాగే పంచాయతీలో వర్షాలకు ఏపుగా పెరిజి, రోడ్లు, ఇళ్ల మధ్య ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. దాంతో వాహనదారులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హర్ష, సుమన్, అరవింద్, సాయిబాబు పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-కావలి



మున్సిపల్ మేనేజర్ సికిందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

పట్టణ పారిశుధ్య కార్మికులకు రావాల్సిన సమ్మె కాలం 16 రోజుల జీతం, జనవరి, ఫిబ్రవరి నెలల హెల్త్ అలవెన్స్, డైలీ కార్మికులకు మూడు నెలలుగా రావాల్సిన జీతాలు ఇవ్వాలని సోమవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ప్రజా విజ్ఞప్తి స్వీకరణ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ సికిందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు షేక్.రెహానాబేగం మాట్లాడుతూ కార్మికులకు గతసంవత్సరం సమ్మె కాలం 16 రోజుల జీతాన్ని, రెండు నెలల హెల్త్ అలవెన్సును, ఏడు నెలలు దాటుతున్నప్పటికీ కార్మికులకు ఇంకా చెల్లించలేదన్నారు. ఇది చాలా అన్యాయమని, కార్మికులు ఎలా బతకాలి అని ప్రశ్నించారు. నిద్ర లేచింది మొదలు పారిశుధ్య పనులు చేస్తూ, ప్రజారోగ్యాన్ని కాపాడుతూ ఉన్న ఇలాంటి వారికి సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. అధికారులు దానిని గుర్తించి ప్రతినెలా జీతాలు సకాలంలో ఇచ్చి పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. కార్మికులు ఆరోగ్యంగా ఆకలి బాధలు లేకుండా ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ డైలీ కార్మికులకు మూడు నెలల జీతాలు ఇవ్వాల్సి ఉందని ప్రతినెలా జీతాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని, తక్కువ జీతాలతో పనులు చేస్తున్న ఈ కార్మికులకు ఈ విధంగా ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. అంతేకాకుండా ఈ కార్మికులను అవుట్ సోర్సింగ్‌లో చేర్పాల్సి ఉన్నప్పటికీ చేర్చకుండా కాలయాపన, జాప్యం చేస్తున్నారన్నారు. తక్కువ జీతాలు ఇచ్చి, ఎక్కువ పనులు చేయిస్తున్నారని, వీరికి కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదన్నారు. అంతే కాకుండా కార్మికులకు ఇవ్వాల్సిన కొబ్బరినూనె, సబ్బు, యూనిఫారం, ప్రతి సంవత్సరం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వడం లేదన్నారు. ముఖ్యంగా కార్మికులకు పనులలో అవసరమైన పనిముట్లు రక్షణ పరికరాలు సక్రమంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కమిషనర్ వెంటనే జోక్యం కల్పించుకొని కార్మికుల ఈ సమస్యల్ని పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక సీనయ్య, శివ కోటయ్య, ఒంగోలు రమేషు, పరుసు జేమ్స్, కె.బాబు, క్రాంతి కుమార్, మహిళా నాయకులు పల్లెపాటి అనిత, లేటి రాజ్యలక్ష్మి, జ్యోతి, నారాయణమ్మ, గద్దె రాగమ్మ, సుకన్య, తదితర కార్మికులు పాల్గొన్నారు.

పనులు చేస్తున్న సిబ్బంది

శకునాలపల్లిలో పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని శకునాలపల్లి పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి కరిముల్లా సోమవారం పారిశుధ్య పనులను శరవేగంగా చేపట్టారు. అందులోభాగంగా కుర్రపల్లి ట్యాంక్ పైప్‌లైన్ మరమ్మతులను చేపట్టారు. ముందుగా ట్యాంక్‌ చుట్టూ ఏపుగా పెరిగిన చెట్లను తొలగించి నీరు లీకేజ్ మరమ్మతులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీలో గ్రామస్తుల అవసరాలను బట్టి ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. అందులో భాగంగా కుర్రపల్లి ట్యాంక్ నుండి నీటిసమస్య తలెత్తడంతో వెంటనే సమస్యను పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

- సిఎంను కలిసిన జెవివి నేత

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి మెట్ట ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యపై వినతి పత్రం అందజేశామన్నారు. ఈ మెట్టప్రాంత పరిసరాలలో ఎక్కువమంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారు డయాలసిస్ చేసుకోవాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. దానికి ఎక్కువ ఖర్చు శ్రమతో కూడుకున్న విషయం ఒకవేళ డయాలసిస్ చేయాలంటే బెడ్లు కూడా ఖాళీగా ఉండవని తెలిపారు. దాంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులందరూ చాలా అవస్థలతో బాధపడుతున్నారన్నారు. వాళ్ళ బాధలను తీర్చాలంటే ఉదయగిరిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. దానిపైన స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ తీసుకొని డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు దిశగా అడుగులు వేసి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు మెట్టప్రజల చిరకాల వాంఛ అని తెలియజేశానన్నారు.

దర్గా నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని మారంరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని గంధంవారిపల్లిలో నూతనంగా దర్గా నిర్మించుకోవడానికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని ముస్లిములు కోరారు. ఆ మేరకు స్థానికనేత గాజులపల్లి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ముస్లిములు సోమవారం తహశీల్దార్ కృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో గంధంవారిపల్లి గ్రామంలోని బస్టాప్ పక్కన దర్గా ఉండేదని నిత్యం ప్రార్థనలు చేసుకునేవారమని అయితే 167-బి నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా దర్గాను తొలగించారని కావున గంధంవారిపల్లి గ్రామానికి చెందిన 136-1 సర్వే నెంబరు గల ప్రభుత్వ భూమిలో కొంత భూమిని నూతనంగా దర్గా నిర్మించుకోవడానికి కేటాయించాలని కోరుతున్నామన్నారు. గతంలో 136- 1 భూమి గ్రామ కంఠంలో ఉండేదని కాబట్టి నూతనంగా దర్గా నిర్వహించుకోవడానికి సహకరించాలని సర్పంచ్ గాజులపల్లి భారతి చంద్రారెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించారని తదుపరి అనుమతుల కోసం తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించామన్నారు. దయచేసి గంధంవారిపల్లి గ్రామంలో దర్గా నిర్మించుకోవడానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ముస్లిములు షేక్ హుస్సేన్, ఖజావలి, రజియా, సలీం, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీ ఆరపాలెంలో సోమవారం జలదంకి విద్యుత్ శాఖ జెఇ చంద్రచారి ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ సిబ్బందితో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి షాపులకి వెళ్లి పాత బిల్లులు చెల్లించాల్సిందిగా వినియోగదారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బకాయిలు చెల్లించని యెడల వారి ఇంటి కనెక్షన్‌ను తాత్కాలికంగా బిగించబడుతుందని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించి విద్యుత్తుకు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

కౌలు రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఉప్పలపాడు, కామిరెడ్డి పాడు గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో, పంట సాగుహక్కు పత్రాలపై అగ్రికల్చర్ అసిస్టెంట్ పి.వెంకటసుబ్బయ్య, మల్లెం కొండయ్య ఆధ్వర్యంలో కౌలు రైతులకు మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస చక్రవర్తి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, అన్ని రకాల పంట బీమాలు వర్తిస్తాయన్నారు. ప్రతిఒక్క కౌలురైతు కచ్చితంగా పంట సాగుహక్కు పత్రాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి విఆర్ఒ మౌనిక, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డ్..

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం
- తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్ చిత్రం

ప్రజాశక్తి -వరికుంటపాడు

నిరుపయోగంగా మారిన తిమ్మారెడ్డిపల్లి డంపింగ్ యార్డ్

మండల పరిధిలోని 24 పంచాయతీల్లో ఉన్న డింపింగ్ యార్డులు నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం నెలకొన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ డంపింగ్ యార్డ్‌లను తెలుగుదేశం ప్రభుత్వం హయంలో నిర్మించారు. డంపింగ్ యార్డ్‌లోకి సేకరించిన చెత్తను సేంద్రియ ఎరువులుగా తయారు చేసుకునే వెసులుబాటు ఉంది. అయితే గత వైసిపి ప్రభుత్వంలో వీటిని ఏ మాత్రం ఉపయోగించు కోకుండా నిరుపయోగంగా పెట్టారు. డంపింగ్ యార్డ్‌లో అసాంఘిక కార్యాలయంగా కొనసాగుతు న్నట్లు సమాచారం. గ్రామ పంచాయతీలో స్వచ్ఛభారత్ కింద గతంలో చెత్తను సేకరించి సంపదను సృష్టించే విధంగా వీటిని నిర్మించారు. అయితే గత ప్రభుత్వం అలంకారప్రాయంగా ఉంచారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులో తడి, పొడి చెత్తలను వేరువేరుగా చేసి సేంద్రియ ఎరువుగా తయారు చేసేవారు. వీటిని నిర్మించటానికి లక్షలు వెచ్చించి కట్టించారు. అలా ప్రజాధనాన్ని నిరుపయోగంగా ఉంచకుండా ప్రజలకు అవసరమయ్యే విధంగా వాటిని ఉపయోగంలోనికి తీసుకురావాలని ఆయా గ్రామాలలోని ప్రజలు కోరుతున్నారు. ఇది ఉపయోగంలోకొస్తే ఆయా గ్రామాల్లో ముగ్గురికి ఉపాధి దొరుకుతుందని తెలుపుతున్నారు. అంతేకాకుండా డంపింగ్ యార్డ్‌లో తయారుచేసిన ఎరువును రైతులు తమ పొలాలకు తీసుకువెళ్లే వెసులుబాటు ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సారించి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సమయానికి నీరందించండి సారూ..

- సిపిఎం ఆధ్వర్యంలో కమిషనర్‌ను కోరిన 19వ వార్డు మహిళలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కమిషనర్‌కు వినిపత్రం అందజేస్తున్న దృశ్యం

మున్సిపల్ కొళాయి నీటిని ఒక నిర్దిష్ట సమయానికి విడుదల చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు ఆధ్వర్యంలో సోమవారం 19వ వార్డు మహిళలతో కలిసి మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లాను కోరారు. ఈ మేరకు సమస్యను తెలియజేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు మాట్లాడుతూ 19వ వార్డులో మున్సిపాలిటీ విడుదల చేస్తున్న కొళాయి నీటిని ఒక నిర్దిష్ట సమయం కేటాయించి నీటిని విడుదల చేయాలన్నారు. 19వ వార్డులో కూలికి వెళుతున్న మహిళలు కొళాయి నీరు వచ్చే సమయానికి వారు పనులకు వెళ్తున్నారని ఏ సమయం వస్తుందో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యను మున్సిపల్ కమిషనర్‌కు తెలియ బరిచారు. స్పందించిన కమిషనర్ ఒక నిర్దిష్ట సమయానికి నీటిని విడుదల చేసి స్థానికులకు అందించేలా తమ మున్సిపల్ సిబ్బందికి తెలియజేస్తామన్నారు. అంతేకాకుండా స్వయంగా తానే ఆ ప్రాంతానికి వచ్చి సమస్యను పరిష్కరిస్తానని మహిళలకు హామీనిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, పద్మ, రమణయ్య, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

మహిమలూరులో గ్రామసభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని మహిమలూరు గ్రామ పంచాయతీలో సోమవారం ఒడిఎఫ్, జల జీవన్ మీషన్ అంశాలపై సర్పంచ్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన ఇఒపిఆర్‌డి టి.ఉషారాణి సమక్షంలో సోమవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మాట్లాడుతూ గ్రామంలోని అందరూ మరుగుదొడ్ల వాడకాన్ని, ప్లాస్టిక్ నిషేధం, తడిచెత్త-పొడిచెత్త వంటి అంశాలపై, జలజీవన్ మీషన్ కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి మంచి నీటి కొళాయిలు ఏర్పాటు వంటి అంశాలపై మాట్లాడారు. తదనంతరం మంచినీటి బావిలో క్లోరినేషన్ కిట్‌తో నీటిని టెస్ట్ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సైదా, పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు రమణా రెడ్డి, నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం బస్ సర్వీస్ ఏర్పాటు

ప్రజాశక్తి-మర్రిపాడు

విద్యార్థుల కోసం మంత్రి 'ఆనం' ఏర్పాటు చేసిన బస్

మండలంలోని నందవరం మోడల్ స్కూల్, మర్రిపాడు జూనియర్ కాలేజీలకు వెళ్లే చుంచులూరు, పడమటి నాయుడుపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులకు మంత్రి ఆనం చొరవతో బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంతో విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మొదటి రోజు విద్యార్థులు కేరింతలతో థాంక్యూ ఆనం సార్.. అంటూ బస్సు ఎక్కారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మర్రిపాడు జూనియర్ కాలేజీ, నందవరం మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఆటోల్లో, బైకుల్లో ప్రయాణిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మర్రిపాడు కు వచ్చిన సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మంత్రిని కలిసి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయమని వినతిపత్రం అందజేశారు. మంత్రి వెంటనే స్పందించి ఆర్‌టిసి ఉన్నత అధికారులతో మాట్లాడి నెల్లూరు నుంచి ప్రత్యేక బస్సును తెప్పించి విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారని, వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే ఈ బస్సు ఏర్పాటుకు సహకారాన్ని అందించిన సాహెూ ఫౌండేషన్ వారికి, ఆర్‌టిసి ఉన్నతాధికారులకు, టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేటి బాలలే రేపటి భవిష్యత్తు

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని ఆత్మకూరు ఉప విద్యాశాఖ అధికారి కె.గోపాల్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో శిక్షా సప్తాహ్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రధానోపాధ్యాయులు అనంతలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కె.గోపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఇవి 7రోజులు పాటు వివిధ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ 7రోజులు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను తిలకించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనంతలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్, ఒ.మల్లికార్జున, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కావలిలో..

ప్రజాశక్తి-కావలి : స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సోమవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని జిల్లా అకౌంట్స్ మానిటరింగ్ ఆఫీసర్ జి.సుధాకర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో తయారు చేయించిన బోధనోపకరణాలను ప్రదర్శించారు. కావలి ఉప విద్యా శాఖాధికారి పి.రఘురామయ్య, ఎంఇఒలు గోవిందయ్య, సిహెచ్.వెంకట సుబ్బయ్య, ప్రధానోపాధ్యాయులు ఎ.బి.నీరజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

ప్రజాశక్తి-కావలి

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను తప్పని సరిగా ధరించి, రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కాపాడు కోవాలని న్యాయవాదులు, లోక్ అదాలత్ సభ్యులు కోరారు. సీనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ చైర్మన్ ఎం.శోభ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో న్యాయవాదులు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్‌మెంబర్, న్యాయవాది ఇసకల సాయిప్రసాద్ మాట్లాడుతూ వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ, తలకు గాయాలు వంటి వాటిని రక్షించుకోవచ్చన్నారు. అలా బైక్‌లపై వెళ్లే వారు హెల్మెట్ ధరించాలని లేనియెడల జరిమానా విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్.సాయి క్రిష్ట, కె.చంద్రశేఖర్ రెడ్డి, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండా రెడ్డి, ప్రయాణికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన స్వచ్ఛంద సంస్థల నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ వీరాంజనేయ స్వామిని ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద సేవాసంస్థల నేతలు కలిశారు. సోమవారం అమరావతిలోని ఆయన ఛాంబర్‌లో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్‌సి ఎస్‌టిలపై జరుగుతున్న దాడుల గురించి ఉద్యోగ ప్రమోషన్ రిజర్వేషన్‌లలో, ఎస్‌సి ఎస్‌టిలకు జరుగుతున్న అన్యాయాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయ స్వామికి వివరించామన్నారు. మంత్రి సానుకూల ంగా స్పందించి తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలుగా మీరు కూడా నిజాయితీతో మీ కార్యక్రమాలు చేపట్టాలని తన వంతు సహాయ సహకారాలు మీకు ఉంటాయని హామీనిచ్చారన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు పి.వి.రమణయ్య, మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, స్వచ్ఛంద సేవా సంస్థల స్టేట్ సలహాదారు, సేవాసంస్థల డైరెక్టర్ పి.ప్రకాష్, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SYED HASAN GHAZI (Old Name), Resident at D.No. 11-730, Boggula Street, Naalugu Kalla Mandapam, Santhapet, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SYED HASSAIN GHAZI** (New Name) S/o. SYED AJMAL.

In the Court of the III Addl. District Judge : Nellore
E.P.No. 935 / 2022
Arbitration Case No. 488 / 2021
M/s. Shriram City Union Finance Ltd., having its Branch Office at Kavali, Rep. by its GPA. Sri **K Phani Kumar** ... Award - Holder

Vs

1. **Bhagyalakshmi Areti**
2. **Areti Srinivasulu**
3. **Areti Venkata Krishnaiah** ... J.Drs

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 2వ జెడిఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే09-08-2024 దిన ఉదయం 10.30 గంటల** నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District, Kavali Registration District, Kavali Sub- Registration District, Kavali Mandal, Musunuru Grama Panchayath, western side to Railway Track Musunuru Village Patta No.100, Sy No.840/1-1 an extent of Ac. 2.50 cents and in Sy.No.827/2 an extent of 2.27 cents total an extent of Ac 4.77 Cents of land laid out into plots, Plot No.47 admeasuring to an extent of 30 ankanams or 240 Sq yds of vacant site **bounded by : East :** Plot No.52, 40.3 ft, **West :** Road 39.9 ft, **North:** Plot No.46, 54.0 ft, **South:** Plot No.48, 54.0 ft, Within these an extent of 30 ankanams or 240 sq.yds of vacant site with all easementary rights and appurtenant therein
DHR Value of **Rs.27,00,000 /-**
Field Assistant Value of **Rs.24,00,000 /-**
Market Value of **Rs.13,20,000 /-**

Sk.Abdul Samath, B.Com., B.L.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.